పెన్ పవర్

## జెఎన్‌టియుకెలో జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్-2కె18







కాకినాడ, పెన్‌పవర్: జెఎన్‌టియుకె ప్రాంగణంలో జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్-2కె18ను ఎన్‌కర్సో-18, సివిల్ ఇంజనీరింగ్ ఫెస్ట్‌ను సౌధ-18, ఈసిఈ ఫెస్ట్‌ను ఇ స్పార్క్-18గా వ్యవహరించుచున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం సెనేట్ హాలు నందు నిర్వహించిన ఈకార్యక్రమం నేటితో ముగిసినది. ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం హాజరు కాగా గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు విచ్చేశారు. ఈఈఈ విభాగాధిపతి డా.టి.మురళీ మోహన్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.ఎం.స్వరూపరాణి, ఈసిఈ విభాగాధిపతి ప్రొ.కె.పద్మప్రియ మరియు ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డా.వివిఎన్.మూర్తి, ఎస్.షమీం భాను, డా.కె.రమాదేవిలు వేదికనలంకరించి జ్యోతిప్రజ్వలన గావించారు. ఈ నేపథ్యంలో రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం మాట్లాడుతూ 72ఏళ్ల ఘన చరిత్ర కలిగిన జెఎన్‌టియు కళాశాల ఇతర కళాశాలలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందన్నారు. నాణ్యతకు, విలువలకు, విధి విధానాలను అవలంభించడంలో తనకు తానే సాటని కీర్తించారు. విద్యార్థులు ఫెస్ట్‌లలో ఎక్కువగా పాల్గొని జ్ఞానసముపార్జన, నూతన సాంకేతిక పోకడల గురించి తెలుసుకుని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు మాట్లాడుతూ సహజవనరులను ఉపయోగించుకుని దేశానికి ఉపయోగపడే పరిశోధనల వైపు దృష్టి సారించాలన్నారు. ఫెస్ట్‌లో పాల్గొనుటకు ముందుకు వచ్చిన వారందరూ విజేతలేనని, గెలుపు ఓటముల గురించి ఆలోచించక పాల్గొని నిపుణుల నుంచి సలహాలు, సూచనలు అందుకోవడంపై ఆసక్తి చూపాలని కోరారు. ఏ విషయమైనా మనస్సు పెట్టి ఆనందంతో నేర్చుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ టెక్ ఫెస్ట్‌లలో నేర్చుకున్న లేదా గ్రహించిన ఆధునిక సాంకేతికతను తమ తోటి స్నేహితులకు కూడా అందించాలన్నారు. సానుకూల దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగి తమ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర ˘మంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, యుసిఇకె, అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి



16
సోమవారం 26 ఫిబ్రవరి 2018

## జేఎన్టీయూకేలో ముగిసిన టెక్ ఫెస్ట్

కాకినాడ(ఆంధ్రజ్యోతి), ఫిబ్రవరి 25: జేఎన్టీయూకేలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్-2018 ఆదివారం సాయంత్రంతో ముగిసింది. యూనివర్సిటీ పరిధిలో పలు కళాశాలల నుంచి ఈఈఈ, ఈసీఈ, సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఫెస్ట్‌కు హాజరయ్యారు. రెండు రోజులు పాటు వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఐఓటీ క్లౌడ్ రోబోటిక్స్, గోసాలార్, పీసీబీ డిజైన్, క్వాడ్‌బాట్, సిక్స్ సెన్స్ రోబోటిక్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.